# ప్రనాందీరంళ్లు

"నీకు నెలకు పదహారువే లొస్తే సరి పోతుందా ?"

'పదహారువేలా ? ఏమిటవి — రాళ్ళా రప్పలా ?'

'రూపాయలు ! పదహారువేల రూపాయలు —'

'ఒక నెలకా ?'

'అవును — నెలకు పదహారువేల రూపాయలు – సరిపోతుందా ?'

'ఆలోచించి చూడాలి – సరిపోతుందో లేదో – ఈ కరువురోజుల్లో —'

'ఆలోచించి చూడు. రేపు చెబుతావా ?'

'ఈ రాత్రి ఆలోచిస్తా — పదహారూ వేలేనా, పైగా డియర్‌నెస్ అలవెన్సు కూడా ఏమైనా... ?'

'అది నేను ఆలోచించాల్సిన విషయం — కొంచెం టైమిస్తే ఆలోచించి చెబుతా —'

'ఆలోచించు – డియర్‌నెస్ అలవెన్సు ఎలాగైనా వుండాల్సిందే – వెధవ పదహారువేలు ఏ మూలకి ? ఈ మధ్య గవర్నర్లుకూడా పుచ్చుకుంటున్నారు అనేక అలవెన్సులు –'

'ఇచ్చేది ప్రభుత్వమైతే ఎంతైనా యిస్తుంది. పుచ్చుకునేవాడు ఎంతైనా పుచ్చుకోవచ్చు – నే నెంత, నా బ్రతుకెంత – మొత్తం నా అంచనా ప్రకారం నెలకు ఆదాయ మెంత వస్తుందో తెలుసునా ?'

'తెలీదు !'

'నలభై వేలు మాత్రమే ! – అందులో పదహారువేలు నీకు యివ్వదలిచాను. నేను మేనేజింగు డైరక్టర్ను గనక మిగతా ఇరవైనాలుగువేలూ నాకూ. ఏం, న్యాయంగాలేదూ ? నీకు డియర్‌నెస్ అలవెన్సు యివ్వాలంటే నా ఇరవైనాలుగు వేలలోంచే ఇవ్వాలి – ఆలోచిస్తాన్లే –'

'సరే – ఏదో ఒక రెండుమూడు వేలైతే చాల్లే, జీతం పదహారువేలూ గాక —'

'ఆలోచిస్తానన్నాగా ? ఎంత వీలైతే అంతా యిస్తా. ఎంతో ఇప్పుడు చెప్పలేను. 'ఇంతా' అని నువ్వు ఆశ పెట్టుకోవద్దు – జీతం మట్టుకు పదహారువేలు నిశ్చయం –'

'నిశ్చయం !'

యం. యస్. మూర్తి.

'నువ్వు వప్పుకున్నట్టేనా ?'

'ఓ '

'ఇష్టం లేకపోతే ఇప్పుడే చెప్పేయి - అంత్యనిష్ఠూరంకన్న. .'

'ఇష్టమే '

'సరే, అయితే ఈ విషయం తేలిపోయింది - అబ్బ ' వ్యాపారంలో దిగడమంటే మాటలా ? ఒక్కొక్క విషయం తెముల్చుకు వచ్చేసరికి తాతలు దిగివస్తారు -'

'దిగివస్తారు !'

'సరే ఇక తిరువాయి కార్యక్రమం - నువ్వు ఎడిటరువి - నేను -'

'మేనేజింగు డైరక్టరువి !'

'ఈ వ్యాపారానికి మూలం నేను గనుక, పెట్టుబడిదారును నేను గనక, నేను మేనేజింగు డైరెక్టరుని -'

'ఎడిటింగ్ వ్యవహారాలు చూసేది నేను గనక నేను ఎడిటరునా ?'

'అవును ! నీకు జీతం పదహారువేలు-'

'అలవెన్సుమాట తరవాత ఆలోచిద్దువుగానిలే -'

'నాకు కారుందని నీవు నిరుత్సాహపడకు - నీకూ ఒకటి కొనిస్తాలే -'

'థ్యాంక్స్'

'నేనో లేడీ టైపిస్టుని వేసుకుంటా-'

'ఉం -'

'నువ్వు నిరుత్సాహపడబోకు - నీకూ ఒక లేడీటైపిస్టును '

'థ్యాంక్స్ !'

'మన ఆఫీసు ఎక్కడవుంటే బాగుంటుంది -'

'మౌంటురోడ్డులో అయితే బాగుంటుందేమో ?'

'బాగుండొచ్చు !'

'సరే ! అక్కడి కది స్థిరపడ్డది- మరి ఇతరవిషయాలు -'

'ఎలాటివీ ?'

'పెట్టుబడి .. '

పెట్టుబడి లేదా ?'

'లేకపోవడ మేమిటి నీ మొహం ? నెలకు నలభై వేలు లాభం వచ్చే వ్యాపారానికి పెట్టుబటి లేకపోవడ మేమిటి ?'

'మరి ఇతర విషయా లంటే ?'

'వాటినిగురించే ఇంక మనం ఆలోచించాల్సింది -'

'ఆలోచించేద్దాం - పట్టు '

'ముందు మనం 'హిందూ'లో ఒక ప్రకటన చెయ్యాలి -'

'ఏమని ?'

'ఇలాగా ఒక పత్రిక పెడుతున్నామనీ, ఏజంట్లు మనతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపమనీ -'

'ఏజంట్లెందుకు - పేపర్లు అమ్మడానికా ?'

'అహను - ఈ రోజుల్లో ఏజెంట్లు లేనిదే పేపర్లెలా ఖర్చవడం ? వారికి నూటికి ఇరవైయైదు చొప్పున కమిషన్ యిస్తాం -

'బాగుంది ఏర్పాటు -'

'ఏజంట్లు ముందుగా మన దగ్గర కొంత డబ్బు ధరావతు కడతారు_'

'బాగుంది '

'ఇదిగాక అడ్వర్టయిజ్మెంటు కోసం మనం 'హిందూ'లో ప్రకటన చేయాలి_'

'తప్పకుండా!'

'ఎడ్వర్టయిజ్మెంట్లమీద ఎంత ఆదాయ మొస్తుందో తెలుసునా?'

'తెలీదు_'

'తెలుసుకో_మనకు నెలకు రాబోయే నలభై వేలలోనూ ముప్ఫయ్యెనిమిది వేలు ఎడ్వర్టయిజ్మెంట్లమీద వచ్చే ఆదాయమే!'

'అలాగనా?'

'అవును సరే, యిదికూడా తేలి పోయినట్టే పోతే మిగిలిందల్లా_రేపు మనం ప్రకటనరాసి 'హిందూ'కు పంపిం చడం

'తప్పకుండా పంపిద్దాం.'

'ముందుగా 'ధరావతు కట్టగల్గిన ఏజంట్లు కావాలి' అని ప్రకటనచేద్దాం_'

'చేద్దాం_'

'అలా చేస్తే కొన్నాళ్ళపాటు మనకు రోజూ ఏజంట్ల దగ్గర్నుంచి మనీ యార్డర్లు వస్తూంటాయి_'

'మన పేపరుకు ఈ ధరావతులే పెట్టు బడి అన్నమాట_'

'ఛ! మన కేం లోటోయి_నెలకు నలభై వేల ఆర్జన కళ్ళచూడబోతున్నాం

'కళ్ళు జిగేలు మంటున్నాయి

'నాకు ఇరవై నాలుగు వేలూ, నీకు పదహారు వేలూ_'

'డియర్ నెస్ అలవెన్సు మాట తర వాత ఆలోచిస్తావుగా_?

'ఓ! సరేగాని, రేపు మనం ఏజంట్లు కావాలని 'హిందూ'లో వేయబోయే అడ్వర్టయిజ్మెంటుకు చార్జి ఎంతవుతుందో తెలుసునా?

'తెలీదు!'

'ఏనిమిది రూపాయలకంటే అవదు_'

'ఇంతేనా?'

'ఇంతే?'

'అయితే రేపే రాసి పంపించేద్దాం?'

'సరే కాని ఇలా చూడూ, ఈ నెలా ఖర్చు నీకు నేను ఇవ్వబోయే ఎదహారు వేలతోబాటూ కలిపి ఇచ్చేస్తాను గాని, ఎనిమిది రూపాయ లుంటే ఇట్లా ఇవ్వు_

.. . . .........

కుని చెవులో ఏదో చెప్పాడు. ఆ సింహం కూడా వెంటనే తోక ముడిచి, బోనులోకి వెళ్ళింది. అందరూ ఆశ్చర్యపడ్డారు. మరో సింహాన్ని వొదిలారు. అదే జరిగింది. అల్లా ఆరు సింహాలని వొదిలారు. అవన్నీ అతను చెవిలో ఏదో చెప్పగానే, భయపడి పారిపోయాయి.

చక్రవర్తి బానిసని కేకేసి, "ఏమిటి రహస్యం? ఆ సింహాల చెవులో నువ్వు చెప్పిన దేమిటి? ఏం చెబితే అవి అల్లా పారిపొయ్యాయి? ఆ కిటుకు చెప్తే, నిన్ను విడిచేసి, స్వేచ్ఛని ఇచ్చి వేస్తాను." అన్నాడుట.

అంటే బానిస చెప్పిన సమాధానం ఇది: "ఏమీలేదు మహారాజా! భోజనం అయ్యాక ఉపన్యసించడం అంటూ వుందికదా. సింహం నన్ను భుజించాక 'నువ్వు ఉపన్యసించవల్సి వుంటుందిస్మా' అన్నాను. అది వినగానే బెదిరిపొయ్యాయి." అన్నాడు. ఉపన్యసించడం అంటే కొందరికి అంతటి భయం వుంటుంది. సింహంకూడా భయపడి పారిపోతుంది. మొదటిసారి ఉపన్యసించవల్సివొచ్చినప్పుడు ఒక ప్రముఖ వ్యక్తి వేదికపై కెళ్ళేముందు తన కాలు విరిగి, సభ వాయిదాపడితే బాగుండు ననుకున్నాడుట. ఒక ప్రముఖ రచయిత ఉపన్యాసం ఇవ్వడంగురించి ఇల్లా వ్రాశాడు: "సినిమానటులను వ్రాయవల్సిందిగా కోరే వెర్రిప్రజ, రచయితలను ఉపన్యసించవల్సిందని అడగడంలో తప్పులేదు. నేను ఉపన్యసించలేను. నేను అందంగా వుండను. నాది గార్ధభస్వరం. చెడ్డ ఉపన్యాసకుడికి వుండే చెడ లక్షణాలన్నీ వున్నాయి నాలో. ఉపన్యసించేటప్పుడు. సణుగుతాను, నసుగుతాను, దగ్గుతాను, తుమ్ముతాను, సకిలిస్తాను, గర్జిస్తాను, మాటలు మింగుతాను, నట్టుకుంటాను, మొహం పీడతలా పెడతాను ఈ ప్రేక్షకులంతే రోత. వీళ్ళందరినీ తన్నబుద్ధివేస్తుంది. తుపాకి చేతికిస్తే బారుచేసి పేల్చి చంపుతాను. సమితి అధ్యక్షుడూ, కావ్యదర్శికన్నసంతానం ఈ ప్రేక్షకజనం; వీరు పాటించాలి సంతాన నిరోధక వ్రతం."

మొదటిసారి వేదికమీదికి వెళ్ళేముందు భూకంపం జరిగి, ప్రేక్షకులూ, నేనూ, అందరం నశింపవాలనిపించింది నాకూను. ఇంకెప్పుడూ ఇట్లాంటి తెలివితక్కువ పన్లకి ఎగపడకూడదని ప్రమాణం చేసుకున్నాను. కాని మనిషి చపలుడు. రెండోసారి ఉపన్యసించినప్పుడు, గుండెకాయ దడదడ కొట్టుకోడం ప్రారంభించింది. అంతవరకూ నాకు అంతటి బలమైన, గట్టి గుండెకాయ ఉందనుకోలేదు. ఆ గుండెచప్పుడుని, విద్యుత్‌తరంగాలుగా మార్చే యంత్రం ఏదన్నా వుంటే, చంద్రమండలంలో రేడియో పెట్టుకున్నవారికి వినబడితీరుతుంది. తల్లి గర్భంలోంచి బిడ్డ నేలమీద పడగానే, మెదడు పని

చెయ్యడం ప్రారంభించి, ఉపన్యాస వేదికపైకి వొచ్చేసరికి నిల్చిపోతుంది.

ఏడుపు. పసికందు తొలి ఉపన్యాసం. కాళ్ళు, చేతులు గిజగిజ కొట్టుకుంటాడు; ఏదో పట్టుకోవాలి. చేతికి గుడ్డపీలిక అందించండి. చేతులు కొట్టుకోడం నిల్చిపోతుంది. మరి ఏడవడు. ఉపన్యాసకుడికి కూడా, పట్టుకునేటందుకు ఏదన్నా కావాలి. సముద్రంలో ఓడ కొట్టుకుపోతూవుంటే, నిలబడాలంటే, లంగరి కావాలి. ఒక ఉపన్యాసకుడు, కోటు బొత్తాం పట్టుకుని మెలితిప్పుతాడు. ఒకడు జేబులో చెయ్యిపెట్టి, ఏదో నలుపుతాడు. మరిఒకడు తన రెండుచేతులూ నలుపుకుంటాడు. ఈ మధ్య కొన్ని సభలలో, ఉపన్యాసకుడు తెచ్చుకున్న కాగితాలని వుంచేటందుకు, ఒక ఎత్తయిన బల్ల పెడుతున్నారు. ఒక్కొక్క ఉపన్యాసకుడు ఆ బల్లని కాగలించుకుని వొదలడు. ఒకొక్కడు, ఎదురుగా వున్న 'మైక్' ని పట్టుకుంటాడు. ఈ మధ్య నే విన్న ఒక ప్రముఖవ్యక్తి, ఉపన్యసిస్తూ ఎడమ చేతిలో ఒక కాగితం మడిచి పట్టుకుని, ఆ కాగితాన్ని కుడిచేతిలోకి లాక్కుని, మళ్ళా ఎడమచేతికి మార్చి, దాన్ని కుడిచేతిలోకి లాక్కుంటూ గడిపాడు, గంటన్నరసేపు. ఆ కాగితం ముక్క లాగివేస్తే, ఆ వ్యక్తి మరి మాట్లాడలేడు. ఏదో పట్టుకోవాలి. లేకుంటే, పడిపోతాడు, జారిపోతాడు, నశింపవుతాడు – అంతభయం. 'తాను చనిపోతాను' – అదీ భయం.

నిజానికి ఉపన్యాసకుడిభయం, తాను భౌతికంగా, శారీరకంగా చనిపోతాను అన్నది కాదు. తన మనస్సు, మెదడు, వ్యక్తిత్వం ఇవి చనిపోతాయి – అన్న భయం. ప్రేక్షకులముందు, మనస్సు తగుల్చుకున్న ముసుగులను తీసివేసి, నగ్నంగా ప్రదర్శించాలి.

నలుగురిముందూ నగ్నంగా వుండలేడు నాగరికుడు. దుస్తులు తీసివేసి, నడివీధిలో నగ్నంగా నడవడానికి ఎంతో ధైర్యం వుండాలి. సిగ్గుపడిపోతాం. నా స్నేహితు డొకడు, కింది వాటలో నగ్నంగా స్నానం చేస్తున్న కన్యని చూసి సిగ్గుపడి, ఏడాదివరకూ తేరుకోలేదు. ఉపన్యసించడం అంటే, నలుగురి మధ్యా నిలబడి నగ్నంగా వున్న మనస్సుని ప్రదర్శించాలి. బొత్తాం నలపడం, జేబురుమాలు మెలితిప్పడం, బల్లని పట్టుకుని ఊపడం – ఇవన్నీ నగ్నంగా వున్న మనస్సుని కప్పడానికి చేసే యత్నాల చిహ్నాలు. ప్రేమకలాపం, కామక్రీడా జరిపినప్పుడు, ప్రేయసీ ప్రియులు, నగ్నంగా వ్యవహరించలేకపోవడం, నాగరిక ప్రపంచం అరిష్టాలలో ప్రధానమైందని, చలం, లారెన్సు, జాయిస్ మొరెడుతున్నారు.

ఏదో విధంగా ప్రేక్షకుల్ని బాధపెట్టని ఉపన్యాసకుడు అరుదు. ఉపన్యాసం

ముగిసి, ఉపన్యాసకుడు గది బైటకి రాగానే తుపాకి బారుచేసి చంపాలనిపించవచ్చు, ప్రేక్షకులలో కొందరికి. ఇట్లాంటి ప్రమాదం ఎప్పుడోగాని జరగదు. కాని ప్రమాదం, ఉపన్యాసకుడికి తప్పదు. అదేమిటంటే, తన్ను తాను హింసించుకోవడం. మనిషి సుఖాన్నీ, సంతోషాన్నీ అన్వేషిస్తాడంటారు, నిజమే. కాని దుఃఖాన్నీ, బాధనీకూడా అన్వేషిస్తాడని చాలామంది గ్రహించరు. తన్ను తాను మానసికంగా, హింసించుకుంటాడు మానవుడు. బాధని కోరతాడు. దుఃఖాన్ని ఆసిస్తాడు, గాయపడాలి అంటాడు. జబ్బు చేయాలంటాడు, ఏదో ప్రమాదం జరిగి, కాలో చెయ్యో విరగాలని కోరుకుంటాడు. బావా అంటాడు. మృత్యువుని కోరతాడు. ప్రాణి చివరికి మృత్యువులో అంత మొందుతుంది. నాలుగంతస్తుల మేడమీదికి వెళ్ళి, గోడ అంచుమీదనుంచి కిందకి చూస్తే కళ్ళు తిరుగుతాయి; కాళ్లు తడబడతాయి. అక్కడనుంచి కిందికి దూకితే? దూకి చనిపోతే–? ఆ చావుని వూహించడంలో ఆనందం పొందుతాడు. ఎలక్ట్రిక్‌ఫాన్ గిరగిర తిరుగుతూవుంటే, అందులో వేళ్లు పెట్టి, నిలిపి, వేలుకి దెబ్బ తగిలితే – ఆ అనుభవాన్ని ఊహించుకుని ఆనందం పొందుతాడు. తోటిమానవుడు చనిపోయే దృశ్యం చూడటంలో ఎంతో ఆనందం పొందేవారు, ప్రాచీన గ్రీకు, రోమ్ నాగరి




కతల ప్రజ. తొడపాశం పెట్టే మాష్టరు, కుస్తీలకెగబడే జనం, డిటెక్టివ్ నవలలో హంతకుడి వేటలో పాల్గొనే పాఠకుడు, కోడ్రికం పెట్టే అత్తగారు, సినిమాచిత్రాలను సెన్సార్ చేసే అధికారి – వీరంతా ఇతరులని బాధించడంలో ఆనందం పొందుతున్నారు – ఆ బాధ తమకి సంభవించినట్టుగా ఊహించుకుని; ఈ ఆనందం వెనక, 'మృత్యువు పైమమకారం' వుంది. మనిషి 'అహం'ని ప్రేమిస్తాడు. తన్ను తాను ప్రేమించుకుంటాడు – ఇది తృష్ణకు కారణం. తన్ను తాను హింసించుకుంటాడు – ఇది మృత్యువుపట్ల కోరిక. 'అహం'ని చంపుకోమనడం కూడా, మృత్యువుపట్ల కోర్కెనుండి జనించినదే. దేన్ని ప్రేమిస్తాడో, దాన్ని చంపుకోవడము – మానవుడి జీవితంలో విషాదకర వ్యవస్థ. ఎవరన్నారో ఇప్పుడు జ్ఞప్తికి రావడంలేదు – "మానవుడు ప్రేమించిన దాన్ని చంపుతాడు – ధైర్యశాలి, కత్తితో

పొడిచి చంపుతాడు; పిరికిపంద, ముద్దుతో చంపుతాడు" అని.

కావల్సినదాన్ని పొందలేనప్పుడు, తన్ను తాను హింసించుకోడం మొదలవుతుంది. శిశువు ఏవో కావాలంటాడు. అవి దొరకవు. కోపం చూపుతాడు. కసి ప్రకటిస్తాడు. తలిదండ్రులపై ఈ కసి కనపరుస్తాడు. కాని మరీ ఎక్కువగా ప్రకటించకూడదు. తల్లీ తండ్రీ ఆతన్ని కనుక్కుంటారు. వారిని మరీ హింస పెట్టకూడదు. తను ఎవరిని ప్రేమిస్తాడో, వారినే ద్వేషించే వ్యవస్థ అది. కాబట్టి, ఆ కసి, ఆ ద్వేషం, తనపైననే చూపుతాడు. రెండేళ్ళ ఆడబిడ్డ — తల్లి చెంచాతో నోట్లో తినడానికి పెడుతూంది. బిడ్డకి ఇష్టం లేదు. గింజుకుని, అయిష్టం కనబరుస్తుంది. తల్లి గ్రహించక, ఇంకా చంచాతో పెడుతూనే వుంది. బిడ్డ ఏం చేసింది? ఆ చెంచాని లాక్కుని, గొంతులో వుంచుకుని, కసిగా, తినుబండారాన్ని వొక్క గుటకలో మింగివేసింది. తనని తాను హింసించుకుంది.

ఈ హింసాతత్వం బీజాలు బాల్యములో నాటబడతాయి. కొన్ని చర్యలు లైంగికానుభూతితో నిమిత్తం గలవి. మేష్టరు బెత్తంతో కొడుతుంటే, కామక్రీడ సౌఖ్యంతో ముడిపడ్డ ఆనందం పొందుతాడుట. నేరస్తుణ్ణి దండించడం— నైతికచింతన, సాంఘికధర్మం—ఇవన్నీ ఈ రకం రహస్యమైన ఆనందంనుండి జనించినవే నంటారు నేటి మనఃశాస్త్రజ్ఞులు. ఇతరులని హింసించడం, మనల్ని మనం హింసించుకోవడం — ఈ రెండూ, 'అహం' శాసించిన నైతికపరిణామాలే. కురుపు సలుపుతూంటె, దాన్ని కెలికీబుద్ధి వేస్తుంది. కెలికి, నెప్పిచేసి 'అయ్యో'అని బాధపడడంలో ఆనందం; సలుపుతున్న పన్నుని కదిపిచూడడం, అట్లాంటిదే. హింసలో రహస్యమైన శారీరక అనుభూతి; మనల్ని మనం హింసించుకోడంలో 'మృత్యువు పట్ల కోరిక'— 'అహం'ని అంతం చెయ్యడం— అదీ మానవుడి నైతిక వ్యవస్థ.

బాల్యంలో తలిదండ్రులు, ఇంట్లో పెద్దలు—ఆదర్శాల పునాదులు వేస్తారు. వారి మాదిరిగా వుండడానికి యత్నిస్తాడు బాలుడు. వారిని అనుకరిస్తాడు, వారి ఆదర్శాలను తనివిగా స్వీకరిస్తాడు. కాని, కొన్ని ఆదర్శాలు, తన వ్యక్తిత్వానికి విరుద్ధాలైనవిగా వుండొచ్చు. అట్లాంటప్పుడు, సంఘర్షణ బైలుదేరుతుంది. సాధించలేక, విఫలుడై ఓడిపొయ్యానే— అన్న చింత వుండిపోతుంది. ఈ చింత నిరంతర దిగులుగా స్థిరపడి—సాధించి, గెలిచినవారిపట్ల ద్వేషంగా పరిణమిస్తుంది. కాని బాలుడు ఎదిగాక వెంటనే, తాను ఓడిపోయినట్లు అంగీకరించక, ఇంకా, ఆ ఆదర్శాలను సాధించడంలో పట్టుదల చూపుతూ, మూర్ఖంగా తయారవుతాడు. అదంతా దగా — అదొక

నాటకం. అది నాటకం అని గ్రహించి, వొప్పేసుకుని, ముసుగు తొలిగించాక, సుఖంగా, హాయిగా, నిశ్చింతగా వుంటాడు – ఉపన్యాసం ముగిసాక, ఉపన్యాసకుడు, హాయిగా, సుఖంగా వున్నట్లు ఆ 'హాయి' 'సుఖం' కొన్ని రోజులు పాటు ఉపన్యాసకుణ్ణి కలవరపెడుతూ వుంటుంది. ఉపన్యాసానికి ముందు పడిన ఆవేదన, ఆదుర్దాకంటె, ఐపొయ్యాక కలిగిన అలజడి వారం వరకూ నిద్ర పట్టకుండా చేస్తుంది. సంగీతం రాని వారు, నేర్చుకునేటందుకు చేసే యత్నాలు విరమించినప్పుడూ, స్థూలకాయం గల స్త్రీలు, సన్నబడాలని చేసే యత్నాలు మానుకున్నప్పుడూ ఇట్లాంటి తహతహ అలజడీ పొందుతారు. ఆదర్శానికీ యదార్థానికీ మరీ ఎక్కువ వ్యత్యాసముస్నప్పుడు, బాధ పడటమేకాకుండా, ఏదో అపరాధం చేశామన్న భావం వుండిపోతుంది. ''నే నింతే సాధించాను – చాలా స్వల్పం'' అనుకున్న వ్యక్తి, అంతటి స్వల్పాన్నే సాధించిన మరొక వ్యక్తిని విమర్శించడు. మరొక వ్యక్తి, సామాన్యుడు; మనం ఘనులం కాబట్టి మనల్ని మనం విమర్శించి, ఖండించుకోవడంలో, మన ఘనత చెప్పివేసి, ఆనందం పొందుతాం. సాధించలేనప్పుడు, ఆదర్శాల అంతస్థుని పరిమితం చెయ్యడం వొక పద్ధతి. స్వల్పమైన ఆదర్శాన్ని ఎన్నుకుని, సాధించి తృప్తిపడటం అన్నమాట. లేదా, ఓటమికి కారణాలు వెదకడం మరొక పద్ధతి. "నా ఆరోగ్యం బాగుంటేనా!" "నాకే గనక అవకాశ ఉంటేనా!'' ఇవన్నీ వెదికే కారణాలు. కాని నేటి సమాజంలో ఏవో విధంగా డబ్బు గడించడమే జీవితలక్ష్యంగా వుంటుంది. కొందరికి ఇది సుఖవు – ముఖ్యంగా డబ్బున్నవారికి డబ్బులేనివారు సంస్కృతీ, విద్యా, కళారాధనా – ఇవి ముఖ్యం కాని, డబ్బు కాదని తృప్తి పడతారు. ఈ రెండూ సాధ్యపడని కొద్దిమంది వుంటారు. ఈ జగత్తు మాయ; పరమాత్మ యదార్థం; తపస్సు ద్వారా, పరమాత్మని చూరగొని, ఐక్యం అవుతాను – అని వీరు ఆధ్యాత్మిక చింతనని లక్ష్యంగా స్వీకరిస్తారు. "ఏ శక్తి సామర్థ్యమూ ప్రతిభా లేనివారు దైవం పేరిట ఖ్యాతి తెచ్చుకుంటున్నారు," అని బెర్నార్డ్‌షా అన్నట్లు, వీరికి శిష్యగణం ఏర్పడి, ఆ శిష్యులుకూడా వీరి ద్వారా మానసిక ఘనతని తెచ్చుకుని తృప్తి పడతారు.

మానసిక శాస్త్రంలో ప్రత్యేక కృషి చేసిన పండితులు చెప్పిన కొన్ని ఉదాహరణలను పొందుపరుస్తాను. అమ్మా నాన్నా చిన్నతనంలో మనపట్ల ప్రేమా, వాత్సల్యమూ చూపుతారు. వారి మెప్పు పొందడంకోసం యత్నిస్తాడు శిశువు. వారు కోరినట్లు నడుచుకోడానికి యత్నిస్తాడు. అదే 'మంచి' అంటేకూడా.

వారు కోరినదానికి విరుద్ధంగా వుంటే, వారు దండిస్తారు. అదే 'చెడ్డతనం' అంటే. అట్లా చెడ్డగా వుంటే, వారు శిక్షిస్తారు. పాపం, శిక్షణ, పశ్చాత్తాపం— ఇవన్నీ ఆ దశలో స్థిరపడతాయి. పెద్దయ్యాక ఈ మంచిచెడ్డలు, 'అహం' 'అహం శాసించిన ఆదర్శం'గా— రూపొందుతాయి.

పదహారుమాసాల వయస్సుగల బిడ్డని, తండ్రి "ఏయ్-ఏయ్" అన్న ధ్వని చేస్తూ బుజ్జగిస్తాడుట. బుజ్జగించడం నిలిచాక, బిడ్డే తనని తాను బుజ్జగించుకుంటూ, "ఏయ్-ఏయ్" అన్న ధ్వనులు చేసిందట. రెండేళ్ళకు మరొక బిడ్డ, తల్లి అసంతృప్తి ప్రకటిస్తూ తనని కొట్టిన విధంగా తను కొట్టుకుందిట. "వెళ్ళి ఆ మూల నిలబడు" అని తల్లి శాసిస్తుంది, శిక్షిస్తుంది. ఆ బిడ్డ తల్లి ఎదురుగా లేనప్పుడు వెళ్ళి మూల నిలబడేదిట. బిడ్డ, తల్లికంఠం, ధోరణి అనుకరిస్తుంది. వారు విధించే శిక్ష, అనుకరించడం సాధ్యం కానప్పుడు అసంతృప్తి లోలోన రేగి, 'గజ్జి'గానో, 'చర్మవ్యాధి' గానో ఆ అసంతృప్తి బైటపడుతుందట. తలిదండ్రుల మెప్పు పొందాలన్న వాంఛ, పెరిగాక సమాజములో నలుగురి మెప్పుకూడా పొందాలన్న కోర్కెగా పరిణమిస్తుంది. ఉపన్యాసకుడు ప్రేక్షకుల మన్ననల నందుకోవాలనుకుంటాడు. ఇది రాదేమోనన్న భయమే ఉపన్యాసకుడి ఆందోళనకి కారణం. ఉపన్యసిస్తేగాని మెప్పు దొరకదు, మెప్పు దొరుకుతుందన్న ధీమా ఏర్పడితేగాని ఉపన్యసించలేడు. మెలితిప్పే బొత్తాం, కాగితం, రుమాలు, పట్టుకుని వూపేబల్ల—ఈ మెప్పుకోసం తహతహలాడే 'అహం' యొక్క బహిర్గత చిహ్నాలు.

ఉపన్యాసకుడుగా తగిన పేరు సంపాదించలేనప్పుడు, ఆ వ్యక్తి అవతారం మారుతుంది. ఇతర ఉపన్యాసకులపట్ల సానుభూతి, ఆపేక్ష, కరుణ, ప్రోత్సాహం – చూపవచ్చు. లేక, ఇతర ఉపన్యాసకుల్ని ఆక్షేపించవచ్చు. అసలు ఉపన్యాసాలు కూడదు; నిశ్శబ్దం, ప్రశాంతత అలవరచుకుని, మౌనంగా గడపాలన్న వొక సిద్ధాంతాన్ని తోటివారి నెత్తిన రుద్దేయత్నం జరగొచ్చు. ఇట్లాంటి వ్యక్తే, ఉపన్యాసం ముగిసి, ఉపన్యాసకుడు బైటకి రాగానే, తుపాకి పేల్చి చంపాలనుకునేవాడు – 'రోగులపట్ల అతిదయ, అమితమైన ఆదరణ చూపడం, ఆదర్శాన్ని సాధించలేక, విఫలులైన వారి లక్షణం' అంటుంది, అన్నాఫ్రాయిడ్ అనే మనశ్శాస్త్ర పరిశోధకురాలు. 'మృత్యువు పట్ల కోర్కె అతిదయగా రూపొందుతుందంటుంది, ఈమె. "నేను గట్టిగా పట్టుదలతో కృషిచేస్తే, ఇవన్నీ చేసివుందును," అంటాడు విఫలుడైన వ్యక్తి. ఇలాంటి వ్యక్తి ఏ కళనీ అభ్యసించక, దేన్నీ

సాధించక, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యంలేని, సామాన్యవ్యక్తిగా వుండటముతోతృప్తిపడతాడు. ఇట్లాంటివారే ఆధునిక కవితనీ, చిత్రకళనీ, "మాకేమీ అర్థం కాదు." అనేనినాదంతో వెక్కిరిస్తారు. ఆధునిక తత్వాన్ని అర్థం కాదంటూ హేళన చెయ్యడము వీరికి 'ఫాషన్.' "ఇప్పుడు వక్తలు ఎక్కడున్నారండీ! వెనక బిపిన్‌చంద్రపాల్, సురేంద్రనాథ్ బెనర్జీ, సరోజినీనాయుడు, ఎనిబిసెంట్, సి. ఆర్. రెడ్డి — వారూ వక్తలంటే!" అంటారు వీరు. వీరికి నన్నయ, యఙ్ఞ ప్రగడ, ముద్దుపళని పేర్లే తెలియవు. తెలుసు, కాని తెలియదని పైకి చెప్పడములో, ఒక ఆధిక్యతని ప్రకటిస్తున్నారు.

"ఈ చిత్రం నా కర్థంకావడంలేదు. ముక్కు, కళ్లు, ఏవి?" అని అడుగుతారు వీరు. మాటిస్ అనే ఫ్రెంచ్ చిత్రకారుడు గీసిన వొక నగ్నస్త్రీ చిత్రం చూసి వొకామె "ఆడది అల్లా వుండదే" అందిట. "ఇది ఆడదికాదు. ఇది వొక బొమ్మ" అన్నాడుట మాటిస్. ఈ దృక్పథమునుండి చిత్రమైన వ్యక్తులు బైలుదేరుతారు. తాను ప్రేమించిన వ్యక్తిని, మరొకామె ప్రేమించి, విజయం సాధించినప్పుడు. విఫలురాలైన స్త్రీ, తన సర్వస్వమూ, విజయం సాధించిన సోదరికి ఇచ్చివేసి, ఆమెకి సేవ చేస్తూ గడిపిందిట. సోదరి పొందిన విజయం తనదిగా భావించి తృప్తిపడిం దన్నమాట. ఒక నవలలో, ప్రేమ సాధించలేని ఒకపురుష పాత్ర, ఇతర ప్రేయసీప్రియుల్ని కలపడంలో గడిపి తృప్తి చెందుతాడు. "మానాన్న గొప్పచిత్రకారుడు; మా అమ్మ మంచిన ర్తకి; మా అన్న గొప్ప కవి;" — ఇవన్నీ ఇతరులద్వారా, మనం పొందే ఘనతకి అంతరంగ చిహ్నాలు.

తలిదండ్రులముందు అనరానిమాట ఏదన్నా అంటే, వారు కూకలేస్తారు. బాలుడు నోరుమూసుగుంటాడు. మౌనం—ముసుగుగా, మనస్సుకి కప్పుకుంటాడు. ఎదిగాక, ఉపన్యసించమంటే, ఆ ముసుగుని తియ్యాలి. తల్లి, తండ్రి, అన్న, మామయ్య — తాను బాల్యంలో ఎరుగున్న పెద్దలు ఎవరన్నా ప్రేక్షకులలో వుంటే, ఆ ముసుగు తియ్యలేడు. వారెవ్వరూ లేకుంటే, కొంతవరకూ సాధ్యపడుతుంది. సన్నిహితులకి వక్త, వ్యక్తిత్వముతో పరిచయం వుండితీరుతుంది. ఉపన్యసించేటప్పుడు, తా మెరుగున్న వ్యక్తీ, ఇప్పుడు ప్రసంగిస్తూవున్న వ్యక్తీ — ఇద్దరూ వొకటో కాదో, నాటకము ఆడుతున్నాడో లేదో వారు వెంటనే పసికడతా రన్నభయంవల్ల, వారి సమక్షంలో ఉపన్యాసం సాగదు. ఎరుగున్న స్నేహితులు, బంధువులు, ఎవ్వరూ ప్రేక్షకులలో వుండరన్న ధీమాతో, నా స్నేహితు డొకాయన, కొత్త ఊళ్ళో చక్కగా ఉపన్యసిస్తాడు. కాని ఇంటికొచ్చి, స్వగ్రామంలో నోరు మెదపలేడు.

"వొద్దు", "కూడదు" "అనకు" "చెయ్యకు" "వెళ్ళకు" -"చెయ్యి పెట్టకు," - లాంటి గర్జనలతో, బాలుడి ఊహాజగత్తులో అంతరాయాలు, నిషేధాలు కల్పిస్తారు పెద్దలు. ఈ నిషేధాల వల్ల బాలుడు, ఊహా జగత్తులో స్వేచ్ఛగా విహరించలేడు. ఆ జగత్తు పరిమితం అవుతుంది. అందులో పెద్దలతో, యుద్ధం రేగుతుంది. పెద్దలు బలశాలులు - వారు నెగ్గుతారు. బాలుడి వోడిపోతాడు. సభలో నిలబడి మాట్లాడలేడు. మృత్యువుని కోరతాడు. తన్ను తాను హింసించుకుంటాడు. "సరే, వొచ్చి మాట్లాడతాను లెండి," అని ఆహ్వానాన్ని స్వీకరించి తన్ను తాను హింసించుకుంటున్నాడు. లోలోన అనుకుంటాడు: "నలుగురి మధ్య నిలబడి. బట్టలు తీసివేస్తాను. ముసుగును తొలిగిస్తాను నా తడాఖా చూపిస్తాను. అప్పుడు కాదన్నారు, కూడదన్నారు, వొద్దన్నారు. ఇప్పుడు, విజృంభిస్తాను. వినండి; చావండి.'' కాని వేదికపై రాగానే, ప్రేక్షకులపట్ల కసి, తన మీదికి ఎదురుతిరుగుతుంది. నా కాలు విరిగి, సభ వాయిదాపడితే బాగుండుననో, భూకంపం వొచ్చి, 'ఉపన్యసించే బెడద తప్పా'లనో అనుకుంటాడు.

బాల్యంలో ఏర్పడే అంతరాయాలు వింత స్వరూపాలు దాలుస్తాయి. ఈ ఉదంతం చూడండి. ఒకామె వుంది. వయస్సు ఇరవై నాలుగు - చదువుకుంది. ఉద్యోగం చేస్తోంది, కాని ఆమె మనస్సు పాడైంది. దిగులుగా వుంటుంది. స్తబ్ధత, మాంద్యం ఏర్పడ్డాయి. డాక్టర్లతో చెప్పుకుంది. ఏమిటి ఆమె అవస్థ? రోడ్డుమీద గబగబ నడుస్తూవుంటే, తను నడవకుండా, జనం అడ్డుకుంటారుట. స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌మీద, రైలు పెట్టెలో ఎక్కడానికి వేగంగా నడుస్తూ వుంటే, జనం అడ్డుకుని, తనని నడవనీయకుండా చేస్తారుట. ఇవన్నీ తప్పించుకుని నడిచేసరికి, రైలు వెళ్ళిపోతుందిట. అట్లాగే బస్‌స్టాండ్ దగ్గరకి వేగంగా నడిచివెడుతుంటే, వాళ్ళూ వీళ్లూ అడ్డు తగులుతారు. తనని తొందరగా నడవనివ్వరు. బస్సు వెళ్ళిపోతుంది. అల్లాగే, ఏ పనీ సకాలంలో జరగనీయకుండా, జనం అడ్డు తగుల్తూండడం వల్ల పన్లు జరక్క, ఆమె వెనకబడిపోతోందని, డాక్టర్లతో చెప్పుకుంది. దీనికి డాక్టర్లు చేసేదేమీలేదు. మనఃశాస్త్రజ్ఞులు ఆమెని పరిక్ష చేశారు. బాల్యంలో ఆమె పొందిన అనుభవాలు, అనుభూతులు ఎట్లాంటివో చెప్పించారు. తేలింది ఇదీ. ఆమె చిన్నపిల్లగా వున్నదశలో, ఇంట్లో పెద్దలు, అడ్డుతగులుతూ వొచ్చారుట. రోడ్డు మీద పెండ్లిబాజా వినబడితే, ఆ చోద్యం చూద్దామని ఈ బాలిక వేగంగా రోడ్డు మీదికి వెళ్ళి చూడాలనుకున్నప్పుడు, తనకంటె ముందే, అమ్మ, అత్తయ్య -

వా రంతా స్థూలకాయులు – గుమ్మం దగ్గరకి వెళ్ళి, ఈ పిల్లకి అడ్డుతగిలే వారు. ఆమె కంటె ముందుగా వెళ్ళే వారు; గుమ్మంలో అడ్డంగా నిలబడి, ఈమెకి ఏదీ కనబడకుండా అడ్డుకునే వారు. వంటింటి చూరు వొకమారు అంటుకొందిట. తను చూడాలని గబ గబ పరుగెడుతుంటే, అత్తయ్యో, అమ్మో, పిన్నమ్మో తన ముందుగా నడిచి, తనని ముందుగా చూడనీకుండా అడ్డు తగిలేశారు. ఇదొక మానసికమైన అంతరాయంగా ఆమె అంతరంగంలో స్థిరపడింది. తనని తాను హింసించు కోడం మొదలెట్టింది. రోడ్డుమీద అందరూ నడుస్తారు. కేవలం ఈమె నడవకుండా, ఎవ్వరూ అడ్డుకోరు. ఈమే, ముందు వెడుతున్నవారి వెనకగా నడిచి, వారు అడ్డు తగుల్తున్నారనుకుని. తను సాధించలేని పనికి సాకుని వెదుకు తూందన్నమాట. ఈమెయే వారి వెనక వెళ్ళి ఆలస్యాన్ని కోరుతుంది. కసిని తనపై తిప్పుకుందన్నమాట. అల్లాగే రోడ్డుమీద ప్రమాదాలు అందరికీ జరగవు. 'ప్రమాదం జరగాలి' అన్న జిజ్ఞాసరహిత మైన కోర్కె గలవారికే జరుగుతాయి ప్రమాదాలు. ఈ కోర్కె పునాదులు 'మృత్యువుపట్ల కోర్కె' అన్న భవనానికీ, బాల్యంలో తాను వేసుకున్న పునాదులు.

ఇంట్లాంటి అడ్డంకులు బాల్యంలో పొందిన వ్యక్తి, ఉపన్యాసకుడుగా తయా రయితే, 'నేను ముందుమాట్లాడతాను, మిగతావారు, నా తర్వాత' అంటాడు. ఉపన్యాసం బెడద, గబగబ కానిచ్చివేసి 'అమ్మయ్య' అని నిట్టూర్చి, ప్రేక్షకు లలో కూర్చుని, మిగతా వక్తల అవస్థ తిలకిస్తూ ఆనందించవచ్చు. మరొకరకం వక్త 'నేను చివ్వర మాట్లాడతాను; మిగతావారిని ముందు కానిమ్మనండి, చివ్వరలో నన్ను పిలవండి' అంటాడు. మిగతవారంతా మాట్లాడేసరికి, ప్రేక్ష కులు విసుగుచెంది వొక్కరొక్కరే జారుకుంటారు. తను మాట్లాడవల్సి వొచ్చే సమాయానికి, హాల్లో జనం ఎవ్వరూ వుండరు – ఇంక అట్లాంటప్పుడు తను మాట్లాడే ప్రమాదం తప్పుతుంది.

అన్నలు, తమ్ముళ్లు, చెల్లెళ్ళు, అక్కలు లేక వొంటిబిడ్డగా పెరిగిపెద్దవాడైన బాలుడు, పెద్దయ్యాక, ఉపన్యసించ వల్సివొస్తే "ఇంకెవ్వరూ లేకపోతే నే వొస్తాలెండి" అంటాడు. అంటే ఆసభలో నొక్కడే ఉపన్యాసకుడుగా వుండాలని కోరతాడు; ఇంకెవ్వరూ వుండకూడదు. పోలికలు, వ్యత్యాసాలు – వాడికంటె వీడిది బాగుంది – అన్న ప్రశంస ప్రేక్షకు లలో రాకూడ దన్న మాట.

మనవైపు తిప్పుకునే ద్వేషభావము, క్రోధము కొన్ని సందర్భాలలో వొక సాముదాయక వ్యవస్థగా పరిణమిం చొచ్చు. మనకి మరొకరిపైన వున్న ద్వేషభావాన్ని, మనవైపు ప్రసరింప

చేసి, బాధపడి, అవతల వ్యక్తిని హింసించడం అన్నమాట. ప్రసిద్ధ మనః శాస్త్రజ్ఞుడు జె. సి. ఫ్లూగెల్, చెప్పింది గమనించతగింది :

"గనులలో పనివాండ్రు, పని నిలిపి, గనులలోనే వుండిపోవడం; కార్మాగారాలలోనూ, దుకాణాలలోనూ, పని నిలుపుచేసి, పనివాళ్లు సమ్మెచెయ్యడం, ఈ విధంగా వారు తమ సౌకర్యాలని త్యాగం చేసి, ప్రజల సానుభూతి పొంది, దానిద్వారా తమకు కావలసిన వాటిని పొందగలగడం, నేటి సమాజంలో పరిపాటైపోయింది. సహాయనిరాకరణోద్యమాలు, అహింసాతత్వం, శాంతియుతమైన సమ్మెలు, జైళ్ళల్లో నేరస్థులూ, రాజకీయ ఖైదీలూ అవలంభించే నిరసన వ్రతాలూ, నిరహారదీక్షలూ ఇట్లాంటివే. కొన్ని పాఠశాలల్లో, విద్యార్థులు చేసే తప్పిదాలకూ, పొరబాట్లకూ ఉపాధ్యాయులను దండించేపద్ధతి ప్రవేశపెట్టి చూశారు. పిల్లల్ని దండించడము బదులు, ఉపాధ్యాయులే తమను తాము దండించుకొంటా రన్నమాట."

మన వ్యక్తిత్వం నిర్దేశించిన ఆదర్శాలను జీవితంలో సాధించే యత్నం లోపించినప్పుడు, ఏదో అపచారం చేసినట్లు బాధపడతాం. అట్లాంటప్పుడు, బాధని ఆహ్వానించి, స్వీకరిస్తాం. "నాకు ఇది జరగాల్సిందే — తగినశాస్తి" అని దుఃఖాన్ని ఎదుర్కొంటాం. తగినశాస్తి జరిగినప్పుడు, తాను పాపం చేశా నన్న భావంనుండి విముక్తు డౌతాడు, మనిషి. అట్లాంటి సందర్భంలో, మనకి బాధ కలగక, అన్నీ సక్రమంగా జరిగి, అనుకూలమైన పరిస్థితులు ఏర్పడి, పురోగమించినప్పుడు, "ఏమిటి చెప్మా! అన్నీ బాగా వున్నాయి — నాకు ఏ అపకారమూ జరగలేదు ఎందుకో!" అని ఆశ్చర్యపడతాడు. బాగావున్నవాణ్ణి చూసి దైవం కూడా ఓర్వలే డంటారు. "అపకారం జరగలేదే! బాధ కలేగలేదే!" అన్న ఈ భయంవల్లనే, మానవుడి పురోగమనానికి అంతరాయం ఏర్పడుతోంది, నేటి నాగరీక సమాజాలలో ఎవరన్నా సుఖంగా వుంటే, వా రేదో అపచారం చేసినట్లు భావించడం వుంది. అల్లా సుఖంగా వుండే అవకాశం, ప్రజాస్వామ్యంలో అందరికీ వుండాలి—ఏకొద్దిమంది అదృష్టవంతులకోకాదు. అది సాధ్యం కాకపోతే అందరూ సమంగా బాధపడాలి; కష్టపడాలి. అసలు అదృష్టానికి తా వుండకూడదు. దీన్ని మనఃశాస్త్రజ్ఞులు, "పాలిక్రటీస్ అడ్డంకు" అంటారు. పాలిక్రటీస్, ప్రాచీనకాలంలో, 'సామోస్'ని పాలించిన నిరంకుశ ప్రభువు. అతను తలపెట్టిన కార్యక్రమాలన్నీ విజయవంతములై ఫలించాయి. ఓటమి అంటే ఏమిటో అత నెరుగడు. అతని అనుచరులు, స్నేహితులు ఆశ్చర్యపడ్డారు. ఇతని కాలం మూడిం దనుకున్నారుట.

అదృష్టదేవత, ఇతన్ని కూలదొయ్యడా నికి పన్నాగాలు పన్నుతూ, వేచివుంది — వొక్కసారి కూలదోస్తుంది, అని బెదిరి, పాలిక్రటీస్ దగ్గరకు వెళ్ళి "అయ్యా, మాకు భయంగా వుంది — మీకు ముప్పు వాటిల్లుతుంది. అది జరగకుండా, ఏదన్నా యాగం చేసి, దానం చెయ్యండి" అని కోరారుట. సరేనని, ఆ ప్రభువు ఖరీదైన తన వేలివుంగరాన్ని సముద్రంలో పారవేశాడుట.

ఆ ఉంగరాన్ని వొక చేప మింగింది. ఆ చేపని బెస్తవాడు పట్టి, వండి, పాలిక్రెటీస్ ప్రభువు విస్తరిలో వొడ్డించారుట. ఆ చేపవొంట్లో ఉంగరం బైట పడింది. అనుచరులు విస్తుపొయ్యారు. ప్రభువు చేసిన దానాన్ని దేవతలు స్వీకరించలేదు. వారు కోపగించి, ఈయన్ని కూలదోయడము తప్పదని నమ్మి, వారంతా ఆ ప్రభువుని విడిచేసి పారిపొయ్యారుట.

పాపం ఎరుగని పసికందు—చిన్నప్పుడు చనిపోతే—పాపం ఎరగని ప్రాణి, దేవతల కిష్టం అని నమ్మడం మనసులో వుంది. మంచివాడు బ్రదకడు నాయనా—పాపీ చిరాయువు— అన్న సూక్తి. జబ్బుతో మంచాన పడినవ్యక్తి, అల్లాగే మూల్గుతూ, మూలుగుతూ నాలుగుకాలాలపాటు వుంటాడు — దబ్బున చావడు. బలంగా, ఆరోగ్యంగా, తలనొప్పంటే ఏమిటో ఎరగని వ్యక్తి 'టప్'మని ఎగిరిపోతా డనుకోడంలో "పాలిక్రెటీస్ అడ్డంకు" వుందన్నమాట.

ఒక్కొక్క రచన, బాగా జరగాలంటే, రచయితకి శరీర అనారోగ్యం అవసరం. అట్లాంటప్పుడు, గట్టిగా కోరితే అనారోగ్యం ప్రాప్తిస్తుంది. జబ్బుగా వున్న దశలో, గొప్ప రచన వెలువడచ్చు. అది పాలిక్రెటీస్ అడ్డంకు తెచ్చిపెట్టేదే, జబ్బుచేస్తే. ఆ సాయంత్రము ఉపన్యసించే అవస్థనుండి తప్పించుకోవచ్చు ననుకుంటే, జబ్బు చెయ్యనూవచ్చు; ఆ జబ్బే, అడ్డంకుని తొలగించి, భయాన్ని పారదోలి, అద్భుతంగా ఉపన్యసించే శక్తినీ ఇవ్వొచ్చు. ఈ అడ్డంకు వొక టుందన్న జిజ్ఞాస వున్ననాడు, భయాన్ని చాలావరకూ జయించే అవకాశం వుందనొచ్చు.

మానసిక శాస్త్రం అంటున్నవాటిని విడిచివేస్తే, వుపన్యాసకుడి భయానికి కారణం — తన్ను తాను ఎదుర్కొనే అవస్థపటడమే అనుకుంటాను. "నిన్ను నువ్వు తెలుసుకో" అంటాయి వేదాలు. మన భావాలు ఎట్లాంటివో, మన నిజస్వరూపం ఏమిటో, పైకి చెప్పివేస్తే గాని, తెలిసిరావు. పైకి చెప్పివేసి, తన్నుతాను తెలుసుకోగలగడం అంటే, మనిషికి భయం. "నేను చాలామంచి వాణ్ణి, గొప్పవాణ్ణి" అని దగా చేసుగోడం సుళువు — ఉపన్యసించకుండా, ఉపన్యసించగానే తన బండారం "నిజస్వరూపం" బైట పడుతుంది. ఇందుకు సిద్ధపడనప్పుడు భయపడి, బెదిరిపోక తప్పదు — సింహానికైనా సరే. ✯